ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 23.03.2026 సమయం : 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమ ఆసియాలో సంఘర్షణ కొనసాగుతున్నప్పటికీ భారత్ లో ఇంధన సంక్షోభం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వ ఆర్థిక ప్రతిపాదనలను అమలు చేయడానికి ఉద్దేశించిన ఫైనాన్స్ బిల్లు - 2026ను పరిశీలన, ఆమోదం కోసం లోక్‌సభ చేపట్టింది.
3. గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం బొగ్గు రంగంలో గణనీయమైన సంస్కరణలు చేపట్టిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు.
4. కోస్తా ఆంధ్రప్రదేశ్, తూర్పు రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, మధ్య మహారాష్ట్ర ఉత్తరాఖండ్‌లలో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

--------------------------

**ADD EVE LS – MODI**

పశ్చిమాసియాలో సంఘర్షణ కొనసాగుతున్నప్పటికీ భారత్ లో ఇంధన సంక్షోభం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ రోజు లోక్‌సభలో పశ్చిమ ఆసియా కొనసాగుతున్న సంఘర్షణపై ఒక ప్రకటన చేస్తూ మోదీ... ఈ విషయంపై భారత్ వైఖరిని వివరిస్తూ, దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సరఫరా సజావుగా సాగుతోందని అన్నారు. దేశంలో 5.3 మిలియన్ మెట్రిక్ టన్నులకు పైగా పెట్రోలియం నిల్వలు ఉన్నాయని చెప్పారు. అదనంగా 6.5 మిలియన్ మెట్రిక్ టన్నులకు పైగా నిల్వల కోసం ఏర్పాట్లు చేస్తోందని మోదీ సభకు తెలిపారు. గత పదకొండు సంవత్సరాలలో దేశంలో చమురు శుద్ధి సామర్థ్యం గణనీయంగా పెరిగిందని,

ప్రభుత్వం వివిధ దేశాల సరఫరాదారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని, సాధ్యమైనంతవరకు చమురు, గ్యాస్ సరఫరాలు కొనసాగేలా ప్రయత్నిస్తున్నామని ప్రధానమంత్రి అన్నారు.

**బైట్ - నరేంద్ర మోదీ**

ఈ సంఘర్షణ మూడు వారాలకు పైగా కొనసాగుతోందని, ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా, ప్రజల జీవితాలపైనా తీవ్ర ప్రభావం చూపుతోందని ప్రధానమంత్రి అన్నారు. ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా, ఈ సంఘర్షణకు త్వరితగతిన పరిష్కారం లభించాలని ప్రపంచం అన్ని పక్షాలను కోరుతోందని ఆయన అన్నారు.

**బైట్ - నరేంద్ర మోదీ**

**NSD**

-------------------------

**PM SPEECH-REACTION**

పశ్చిమ ఆసియా సంక్షోభం కారణంగా తలెత్తే ఎలాంటి పరిస్థితిసైనా ఎదుర్కోవడానికి భారత్ సిద్ధంగా ఉందని, ఈ రోజు లోక్‌సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రకటన స్పష్టం చేసిందని బీజేపీ ఎంపీ రాజీవ్ ప్రతాప్ రూడీ అన్నారు. మీడియాతో మాట్లాడుతూ.. హోర్ముజ్ జలసంధిలో ఎలాంటి అడ్డంకినీ భారత్ అంగీకరించదని ప్రధానమంత్రి మోదీ స్పష్టం చేశారని రూడీ తెలిపారు.

**బైట్- రాజీవ్ ప్రతాప్ రూడీ**

పరిణామం చెందుతున్న పశ్చిమ ఆసియా సంక్షోభంపై ప్రధానమంత్రి మోదీ ఈ రోజు లోక్‌సభలో యావత్ దేశానికి చాలా వివరంగా, భరోసా ఇచ్చే విధంగా సమాధానం ఇచ్చారని బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య అన్నారు.

**NSD**

-------------------------

**REV LS-FINANCE BILL**

2026-2027 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వ ఆర్థిక ప్రతిపాదనలను అమలు చేయడానికి ఉద్దేశించిన ఫైనాన్స్ బిల్లు - 2026ను పరిశీలన, ఆమోదం కోసం లోక్‌సభ చేపట్టింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు.

కాంగ్రెస్‌కు చెందిన డాక్టర్ అమర్ సింగ్ చర్చను ప్రారంభిస్తూ... దేశంలో నిరుద్యోగ సమస్యను ప్రస్తావించారు. ప్రభుత్వం కల్పిస్తున్న పన్ను మినహాయింపులు కొన్ని ఎంపిక చేసిన సంస్థలకు మాత్రమే ప్రయోజనం చేకూరుస్తున్నాయని ఆరోపించారు. దేశంలో ద్రవ్యోల్బణం అతిపెద్ద సవాలని పేర్కొంటూ, దానిని ఎదుర్కోవడానికి ప్రభుత్వ వ్యూహాలు ఏమిటని ఆయన ప్రశ్నించారు.

బీజేపీ కి చెందిన డాక్టర్ నిషికాంత్ దూబే చర్చలో పాల్గొంటూ... యూపీఏ ప్రభుత్వ హయాంలో గోల్డ్, ఆయిల్ బాండ్లను జారీ చేసిందని ఆరోపించారు. పశ్చిమ ఆసియా వివాదం కారణంగా అమెరికాలో డీజిల్, చమురు ధరలు 20 శాతం, దుబాయ్‌లో 23 శాతం పెరిగినప్పటికీ, దేశ ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ ధరలను పెంచలేదని ఆయన పేర్కొన్నారు.

సమాజ్‌వాదీ పార్టీకి చెందిన రాంశంకర్ రాజ్‌భర్ మాట్లాడుతూ... జీడీపీ వృద్ధి చెందుతున్నప్పటికీ దేశంలో నిరుద్యోగిత రేటు ఎందుకు ఎక్కువగా ఉందని ప్రశ్నించారు. LPG సిలిండర్ల బుకింగ్‌కు సంబంధించి ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాలను కూడా ఆయన విమర్శించారు. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన సౌగతా రాయ్ మాట్లాడుతూ... యూఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడటంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్య, విద్యా రంగాలపై ఖర్చులు తగ్గుతున్నాయని ఆయన ఆరోపించారు.

**NSD**

-------------------------

**RS - COAL**

గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం బొగ్గు రంగంలో గణనీయమైన సంస్కరణలు చేపట్టిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. రాజ్యసభలో ఒకప్రశ్నకు సమాధానిమిస్తూ మంత్రి... ప్రపంచంలోనే అత్యధిక బొగ్గు నిల్వలు ఉన్న దేశాలలో భారత్

ఐదవ స్థానంలో ఉందని, రాబోయే 60 నుండి 70 సంవత్సరాల వరకు దేశ ఇంధన అవసరాలను తీర్చడానికి ఈ నిల్వలు సరిపోతాయని పేర్కొన్నారు.
దేశ ఇంధన రంగంలో బొగ్గు పాత్ర అత్యంత కీలకమని, మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో దాదాపు 74 శాతం బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ కేంద్రాల నుంచే లభిస్తోందని మంత్రి చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి, వినియోగంలో భారత్ ప్రస్తుతం రెండవ అతిపెద్ద దేశంగా ఉందని ఆయన వెల్లడించారు. దేశీయ ఉత్పత్తిని మరింత పెంచేందుకు ప్రభుత్వం బొగ్గు అన్వేషణ కార్యకలాపాలను ముమ్మరం చేసిందన్నారు. బొగ్గు ఉత్పత్తిని పెంచడం, అనుమతుల ప్రక్రియను సరళీకృతం చేయడం, పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి చర్యలపై ప్రభుత్వం నిరంతరం దృష్టి సారిస్తోందని కిషన్ రెడ్డి సభకు తెలిపారు.

**NSD**

-------------------------

**LS - KERALAM FUND:**

జాతీయ విపత్తు ఉపశమన నిధి (NDMF) కింద కేరళ రాష్ట్రానికి దాదాపు 312 కోట్ల రూపాయలను మంజూరు చేసినప్పటికీ, అక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను వినియోగించుకోలేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ.. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం 'వినియోగ ధృవీకరణ పత్రాలను' (యుటిలైజేషన్ సర్టిఫికేట్లు) సమర్పించినప్పుడు మాత్రమే తదుపరి విడత నిధులు విడుదలవుతాయని సీతారామన్ స్పష్టం చేశారు.

**(బైట్ - నిర్మలా సీతారామన్)**

**NSD**

-------------------------

**PATIL JAL JEEVAN MISSION:**

జల్ జీవన్ మిషన్ కింద దేశ వ్యాప్తంగా 16 కోట్లకు పైగా ఇళ్లకు కుళాయి ద్వారా నీటి సౌకర్యాన్ని కల్పించినట్లు కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన 'ప్రపంచ జల దినోత్సవ సదస్సు - 2026' ప్రారంభ సమావేశంలో ఆయన ప్రసంగించారు. నీటి పరిరక్షణ, సుస్థిర నీటి నిర్వహణపై సలహాలు అందించడానికి,

ఆలోచనలను పంచుకోవడానికి ఈ సదస్సు ఒక అద్భుతమైన వేదికగా ఉపయోగపడుతుందని మంత్రి పేర్కొన్నారు.

**(బైట్ - సీఆర్ పాటిల్)**

**NSD**

**-------------------------**

**DAY IMD WEATHER**

కోస్తా ఆంధ్రప్రదేశ్, తూర్పు రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, మధ్య మహారాష్ట్ర ఉత్తరాఖండ్‌లలో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. రాబోయే రెండు రోజులలో మరాఠ్వాడా, పశ్చిమ బెంగాల్, ఈశాన్య రాష్ట్రాలలో కూడా ఇటువంటి పరిస్థితులే కొనసాగుతాయని పేర్కొంది. రేపు కేరళ మాహేలలో వేడి, తేమతో కూడిన వాతావరణం ఉంటుందని తెలిపింది. రాబోయే 4 రోజులలో వాయువ్య భారతదేశంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 3 నుండి 6 డిగ్రీల సెల్సియస్ వరకు క్రమంగా పెరిగే అవకాశం ఉందని తెలిపింది.

**NSD**

-------------------------

**GAURAV:: MADHVI** **EPP**

**23.03.2026**

**EVE. LS - PM**

Prime Minister Narendra Modi has said there is no energy security crisis in India despite on-going West Asia conflict. Making a statement on the on-going West Asia conflict and explaining India’s position on the issue in the Lok Sabha today, Mr Modi said, the supply of petrol and diesel remains smooth across the country. He asserted that India has more than 5.3 million metric tonnes of strategic petroleum reserves. Mr Modi informed the House that the country is also working on arrangements for more than 6.5 million metric tonnes of additional storage. He highlighted that in the last eleven years, the country’s refining capacity has increased significantly.

The Prime Minister said, the government is in constant contact with suppliers from different countries and effort is to ensure that oil and gas supplies continue from the sources wherever possible.

**(Byte - Narendra Modi)**

The Prime Minister said, this conflict has been going on for more than three weeks, and it has a severe impact on the global economy and the lives of the people. He said, in view of the prevailing situation, the world is urging all sides for an early resolution to this conflict.

**(Byte - Narendra Modi)**

**ANAND/DIPENDRA/SANJEEV/MAIL/ 1442 HRS**

**PARAS::MEENU EPP 23.03.2026**

**PM SPEECH-REACTION**

BJP MP Rajiv Pratap Rudy has said that Prime Minister Narendra Modi's statement in the Lok Sabha today made it clear that India is ready to tackle any situation emerging due to the West Asia crisis. Talking to Akashvani News, Mr Rudy said, Prime Minister Modi clarified that India will not accept any obstacle in the Strait of Hormuz.

**BYTE- RAJIV PRATAP RUDY (NSD WHATSAPP)**

BJP MP Tejasvi Surya said, Prime Minister Modi has given a very detailed and reassuring reply in the Lok Sabha today to the whole nation regarding the evolving West Asia crisis. Talking to Reporters at the Parliament premises, Mr Surya said that Prime Minister Modi assured the common man of the country that India's energy security is being taken care of.

**BYTE- TEJASVI SURYA (NSD WHATSAPP)**

**AKSHIT/1633**

**GAURAV :: MADHVI DPP**

**23.03.2026**

**RS - COAL**

The government has undertaken significant reforms in the coal sector over the past few years, and the allocation process of coal blocks has been made more transparent. Replying to supplementaries during Question Hour in the Rajya Sabha today, Coal Minister G Kishan Reddy said that India holds the fifth-largest coal reserves in the world and is expected to meet

the country's energy needs for the next 60 to 70 years. He said that Coal continues to play a crucial role in India's energy sector, and around 74 per cent of the country's electricity generation is based on coal-based thermal power plants. Mr Reddy added that the government has also stepped up coal exploration activities to further enhance domestic production. The Minister said, India is currently the second-largest producer and consumer of coal globally. He said, the government continues to focus on policy measures aimed at increasing coal production, simplifying approval processes, and ensuring environmental sustainability, in line with the country's long-term development goals.

**(Byte - G Kishan Reddy)**

**<><>DIPENDRA/ANAND/ MAIL/1320 HRS**

**PARAS::MEENU EPP**
**23.03.2026**
**REV LS-FINANCE BILL**

Lok Sabha has taken up the Finance Bill, 2026, for consideration and passing. The bill seeks to give effect to the financial proposals of the Central Government for the financial year 2026-2027. Union Finance Minister Nirmala Sitharaman moved the bill in the House.

Initiating the discussion, Dr Amar Singh of Congress raised the issue of unemployment in the country. He alleged that the tax exemption provided by the government is benefiting only selected entities. He said inflation is the biggest challenge in the country, questioning what the government's strategies are to tackle it.

Participating in the discussion, Dr. Nishikant Dubey accused the UPA government of issuing the Oil Bonds and Gold Bonds in its tenure, saying that these instruments have put an additional burden on the government exchequer at the current times. He said, diesel and oil prices have increased 20 per cent in USA, 23 percent in Dubai due to the West Asia conflict, but the government has not increased the prices of diesel and petrol to give relief to the people of the country.

Ramshankar Rajbhar of Samjawadi Party questioned why the unemployment rate is high in the country despite growth in GDP. He also criticised the government's recent decisions regarding the booking of LPG cylinders. Sougata Ray of Trinamool Congress raised the issue of rupee weakness against the US dollar. He accused that expenditures on health

and education are going down.

Arun Nehru of DMK said, debt to GDP ratio has reached to 56 percent and the Central government is not adhering to Fiscal Responsibility and Budget Management Act. Sunil Kumar of JDU lauded the Finance Minister Nirmala Sitharaman for presenting the development-oriented and inclusive budget. He said, this year’s budget focuses on employment generation and creating infrastructure.

Anil Yeshwant Desai of Shiv Sena (UBT) said, metro cities are facing basic amenities to the residents like electricity, good roads, water, and clean air. Discussion is underway.

**BHUPENDRA/ANAND/DIPENDRA/1632**

**GAURAV** **DP-I**
**23.03.2026**

**DAY IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast thunderstorms accompanied by lightning and gusty winds over Coastal Andhra Pradesh, East Rajasthan, Himachal Pradesh, Madhya Maharashtra and Uttarakhand for today. Similar weather conditions are expected over Marathwada, Sub Himalayan West Bengal and North Eastern states during the next two days. The Met Department has further predicted hot and humid weather conditions over Kerala and Mahe till tomorrow. According to the Weather Agency, a gradual rise in maximum temperatures by 3 to 6 degree Celsius is expected over Northwest India during the next 4 days.

**<><>SAUMYA/1258 HRS**